**స్వమాన మాసము** **08.05.2016**

## స్వమాన వారము - 2

**1. స్వమానము** – నేను సంతుష్టమణి, సంతుష్టతా దేవిని (సంతోషి మాతను).

–సంగమయుగ విశేషత సంతుష్టత. ఇదే బ్రాహ్మణ జీవితం యొక్క విశేషమైన ప్రాప్తి. సంతుష్టత మరియు ప్రసన్నత లేకపోతే బ్రాహ్మణునిగా అవ్వడంలో లాభమే లేదు. కనుక సంతుష్టంగా ఉండండి మరియు అందరినీ సంతుష్టపరచండి, ఇందులోనే సత్యమైన సుఖము ఉంది, ఇదే సత్యమైన సేవ.' **– బాప్‌దాదా**

**2. యోగాభ్యాసం –**

1. పరంధామంలో ఆత్మనైన నేను శివబాబా కిరణాల క్రింద ఉన్నాను... బాబా నన్ను సర్వ గుణాలు మరియు శక్తుల ఖజానాలతో సంపన్నంగా చేస్తున్నారు... ఈ ఆధ్యాత్మిక ఖజానాలతో సంపన్నంగా అయిన నేను ఆత్మను సంతుష్టంగా అవుతూ ఉన్నాను. 'పొందాల్సింది పొందేసాను' అన్న పాటను మనసుతో పాడుకుంటున్నాను... ఆత్మనైన నేను బాబానుండి ప్రాప్తించిన ఆధ్యాత్మిక సంపదల వర్షాన్ని పూర్తి సృష్టిపై వర్షిస్తున్నాను...
2. పరమాత్మ ప్రాప్తులతో సంపన్నంగా ఉన్న సంతుష్టత దేవిని నేను... నేను విభిన్న మందిరాలలోకి వెళ్ళి అక్కడున్న జడమైన ప్రతిమల స్థానంలో విరాజితమవుతున్నాను... మరియు భక్తుల సర్వ మనోకామనలను పూర్తి చేస్తున్నాను... వారికి సంతుష్టత యొక్క వరదానాలను ఇస్తున్నాను...

**3. ధారణ - సంతుష్టంగా ఉండాలి మరియు సంతుష్టపరచాలి**

– 'సంతుష్టతకు బీజము సర్వ ప్రాప్తులు, అసంతుష్టతకు బీజము స్థూల మరియు సూక్ష్మ అప్రాప్తి. బ్రాహ్మణులైన మీ గాయనము – 'బ్రాహ్మణుల ఖజానాలో అప్రాప్తి వస్తువేమీ లేదు', మరి అసంతుష్టత ఎందుకు ఉంటుంది? మీ తండ్రి దాత–వరదాత అయినప్పుడు, ఇంత పెద్ద ప్రాప్తి లభించినప్పుడు, మరి అసంతుష్టత ఎందుకు?

– 'చేయించేవారు చేయిస్తున్నారు, నేను కేవలం నిమిత్తంగా అయ్యి కార్యం చేస్తున్నాను' – ఈ స్మృతితో సేవలో మరియు స్వ పురుషార్థంలో సదా సంతుష్టంగా ఉండండి. ఎవరి సేవకు నిమిత్తులుగా అవుతున్నారో వారికి కూడా సంతుష్టత ఉంటుంది. సదా సంతుష్టంగా ఉండటము మరియు ఇతరులను సంతుష్టపరచడము – ఇదే విశేషత.' **– శివ భగవానువాచ**

**4. చింతన -**

– సంతుష్టత అంటే ఏమిటి? సంతుష్టత ఎందుకు ఆవసరము??

– అసంతుష్టతకు కారణము ఏమిటి?

– స్వయం సంతుష్టంగా ఉంటూ ఇతరులను సంతుష్టపరచడానికి ఏమి చెయ్యాలి?

**5. కర్మయోగుల కొరకు** – ప్రియమైన కర్మయోగుల్లారా! ఎప్పుడైనా కోరుకున్న విధంగా పని జరగకపోతే, కోరుకున్న వస్తువు లభించకపోతే వ్యక్తి అసంతుష్టంగా ఉంటాడు, కానీ గుర్తుంచుకోండి – 'నా భాగ్యంలో ఉన్నదానిని నా నుండి ఎవ్వరూ తీసుకోలేరు, నా భాగ్యంలో లేనిదానిని ప్రపంచంలోని ఏ శక్తి నాకు ఇవ్వలేదు.' మనం ఇతరులను చూసినప్పుడే మనకు అసంతుష్టత వస్తుంది, మరి మనం కేవలం స్వయానికి లభించిన ప్రాప్తులనే చూస్తూ ప్రభువుకు ధన్యవాదాలు తెలుపుకుందాం. మరి రండి, మనమందరం ఈ రోజు ఈ సంకల్పం చేద్దాం – 'మేము ఎట్టి పరిస్థితులలోనూ సంతుష్టంగా ఉంటాము మరియు సర్వులను సంతుష్టపరుస్తాము.'